క్లుప్తంగా

ఎస్‌డీజీ సర్వే వేగవంతం చేయండి

పెళ్లకూరు: గర్భిణులు, చిన్నారుల్లో రక్తహీనతను నివారణకు చేపట్టిన ఎస్‌డీజీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ సురేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం తాళ్వాయిపాడులో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

చిల్లకూరు: జగనన్న లే అవుట్‌లలో ఇళ్లు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం ఏపీఓ గిరి సూచించారు. సోమవారం ఆయన పారిచెర్లవారిపాళెంలోని లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. క్షేత్ర సహాయకులు శేషురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.2.39 లక్షలు

నాయుడుపేటటౌన్: గ్రామదేవత పోలేరమ్మ ఆలయానికి హుండీల ద్వారా రూ.2.39 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ పాయసం శాంతారావు తెలిపారు. సోమవారం స్థానిక దేవాదాయశాఖ అధికారి శాంశక్‌కుమార్ సమక్షంలో సీవీ రామన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు లెక్కించారు. హుండీలో మొత్తం రూ.2,39,699 ఆదాయం వచ్చినట్లు ఈఓ వెల్లడించారు. ఆ నగదును బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్‌బీకేఆర్ ఎన్‌బీఏ గుర్తింపు

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీకి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్(ఎన్‌బీఏ) గుర్తింపు టైర్-1 స్థాయిలో లభించినట్లు కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. కళాశాలలో అందిస్తున్న బీటెక్ కోర్సులకు తగిన గుర్తింపును ఎన్‌బీఏ అందజేసిందన్నారు. 2022–23 విద్యా సంవత్సరం నుంచి మూడేళ్ల పాటు ఈ గుర్తింపు ఉంటుందన్నారు. కళాశాలకు ఎన్‌బీఏ గుర్తింపు లభించడంపై కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అధ్యాపకులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

సీఎంకు అండగా నిలవాలి

గూడూరు: ముస్లింలందరూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మోహిద్దీన్ కోరారు. గూడూరులోని మైనార్టీ కార్యాలయంలో సోమవారం హర్ ధిల్ మే వైఎస్సార్.. హం సబ్ జగన్‌కే సాథ్ కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు కాలేషా, ఈద్గా యూత్ అధ్యక్షుడు షబ్బీర్, యస్థానీ, మౌలాలీ, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఓజిలి: ప్రియురాలి ఇంటి ఎదుటే ప్రియుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మండలంలో కురుగొండ గ్రామంలో ప్రియురాలు యువతి ఇంటి ఎదుటే ప్రియుడు శివతేజ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న సంఘటన విదితమే. తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శివతేజ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దారం ఆదిలక్ష్మి తెలిపారు.

సలహాలు పాటించాలి

సూళ్లూరుపేట రూరల్: వ్యవసాయ అధికారులు సలహాలు పాటించి పంటల్లో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏడీ శ్రీనివాసులు తెలిపారు. సూళ్లూరుపేట మండలంలోని కొమ్మినేనిపల్లెలో మహిళా రైతులకు సేంద్రియ వ్యవసాయంతో పాటు చిరుధాన్యాల పంటలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న నమ్మకాన్ని నిలబెట్టాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చేందుకు నియమించిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. పట్టణంలోని పీవీఆర్ కల్యాణ మండపంలో గూడూరు రూరల్ పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గూడూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూరల్ మండలంలోని మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు వేసేందుకు నిధులు మంజూరు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు వై శ్రీనివాసులరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కే గోవర్దన్, కుందకూరు, విందూరు సర్పంచ్‌లు శీనయ్య, మస్తాన య్య, నాయకులు శంకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మహేంద్రయాదవ్, అల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావడమే లక్ష్యం



రాపూరు: మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాపూరు సమీపంలోని మద్దెలమడుగు తెలుగుగంగ అతిథిగృహం వద్ద మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి, జగనన్నకు కానుకగా ఇస్తామన్నారు. ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళీధర్, సంగీత నృత్య అకాడమీ చైర్మన్ శిరీష, నేతలు బత్తిన పట్టాభిరామిరెడ్డి, పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గంగిశెట్టి దయాకర్‌రెడ్డి, డాక్టర్ ఖాదర్‌బాషా, రాఘవయ్య, మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యం

సైదాపురం: ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యమని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. సైదాపురంలో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి గృహ సారథులు, కన్వీనర్లు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. జేసీఎస్ కన్వీనర్ రవికుమార్ యాదవ్, నేతలు చెమిర్తి శ్రీనివాసరాజు, గోగినేని శివకుమార్, ప్రభాకర్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, రాఘవరెడ్డి, జనార్దన్‌రాజు, ఆదిశేషయ్య, మాలకొండారెడ్డి, సురేష్‌రెడ్డి, ఢిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లులా చూస్తున్నారు

గూడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లులా చూస్తున్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆయన అన్ని శాఖల అధికారులతో సోమవారం అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత ఆర్డీఓ కిరణ్‌కుమార్ రామ్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక పార్టీలతోపాటు, కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు.

గడప గడపలో సంక్షేమం



బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

తడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో గడప గడపలోనూ సంక్షేమం తాండవిస్తుందని ఎమ్మెల్యే, టీటీడీ బోరు సభ్యుడు కిలివేటి సంజీవయ్య అన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు రవిరెడ్డి ఆధ్వర్యంలో పెరియవట్టు గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి స్థానికులు ఘన స్వాగతం పలికారు.

నమ్మకానికి మరో పేరే జగనన్న

నమ్మకం, భరోసా, నిజాయతీకి మరో పేరే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. వలంటీర్లు, గృహసారథులతో తడ కండ్రిగలోని ఓ హోటల్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తల్లొగ్గక ఆరునెలల వ్యవధిలోనే 90 శాతం పనులు నెరవేర్చిన ఘనుడు మన జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కే రఘురెడ్డి, సర్పంచ్ చిన్నప్పన్, డీసీఎంఎస్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతి, నాయకులు సుందర్‌రెడ్డి, సుధాకర్, రమేష్, మురుగన్, జయకుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, రాధాకృష్ణ, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారానికే ప్రత్యేక స్పందన



ప్రత్యేక స్పందనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కళ్యాణ్

గూడూరురూరల్: ప్రజాసమస్యల సత్వరమే పరిష్కారానికే గూడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ప్రత్యేక స్పందన కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. గూడూరులోని సంఘమిత్ర కార్యాలయంలో సోమవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని, వీటిని సత్వరం పరిష్కరించేందుకే ప్రత్యేక స్పందన చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ లీలారాణి, డీఎల్‌డీఓ వాణి పాల్గొన్నారు.

పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు పెంపు

గూడూరు: పోస్టల్ పొదుపు పథకాలపై కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేట్లు పెంచిందని డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్‌వీవీఏకే కుమార్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 6.70 వడ్డీ శాతం ఉన్న పోస్టల్ మంత్లీ ఇన్కమ్ స్కీం 7.1 శాతానికి పెంచడం జరిగిందన్నారు. అలాగే 5.50 శాతం ఉన్న సంవత్సరం పోస్టాఫీస్ టైం డిపాజిట్ వడ్డీని 6.6 శాతానికి, 5.70 శాతం ఉన్న రెండేళ్ల పోస్టాఫీస్ టైం డిపాజిట్ వడ్డీని 6.8 శాతానికి పెంచిందన్నారు. 5.80 మూడేళ్ల పోస్టాఫీస్ టైం డిపాజిట్ వడ్డీని 6.90 శాతానికి, 6.70 శాతం ఉన్న ఐదేళ్ల పోస్టాఫీస్ టైం డిపాజిట్ వడ్డీని7.0 శాతానికి పెంచిందన్నారు. గతంలో కిసాన్ పత్ర మెచ్యూరిటీ 123 నెలలు ఉండగా, ప్రస్తుతం 120 నెలలకు కుదించిందని చెప్పారు. 6.80 శాతం ఉన్న నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్ వడ్డీని 7 శాతానికి, అలాగే 7.60 శాతం ఉన్న సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం వడ్డీని ప్రస్తుతం 8 శాతానికి పెంచినట్లు ఆయన తెలిపారు.

గూడూరుకు మంచి పేరు తేవాలి



ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి, తదితరులు

గూడూరురూరల్: క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి, గూడూరుకు మంచిపేరు తీసుకురావాలని వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి కోరారు. మండలంలోని కొండాగుంట జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు శాలువ కప్పి, సత్కరించి, నగదు పురస్కారాలను అందజేశారు. అలాగే స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. ఎల్లసిరి మాట్లాడుతూ కొండాగుంట పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బి.జ్యోత్స్న, సౌమ్య, ద్రాక్షాయణి టెన్నికాయిట్, అయ్యవారిపాళెం జెడ్పీ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సుష్మా బాల్ బ్యాడ్మింటన్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. మారుమూల గ్రామాల విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఎస్వీ రత్నం చారిటబుల్ ట్రస్టు అధినేత శ్రీకంటి రామ్మోహన్‌రావు, సర్పంచ్ కె.రమణమ్మ, పాఠశాల హెచ్.ఎం. కోటేశ్వరరావు, పేరంట్స్ కమిటీ చైర్మన్ బాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కోట: మండలంలోని విద్యానగర్ వద్ద సోమవారం రాత్రి లారీ, మోటార్‌బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. వాకాడుకు చెందిన సునీల్‌కుమార్ విద్యానగర్ నుంచి వాకాడుకు మోటార్‌బైక్‌పై వెళుతుండగా ధాన్యం లోడుతో గూడూరు వైపు వెళుతున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో సునీల్‌కుమార్ కాలికి తీవ్రగాయమైంది. ఎస్‌ఐ పుల్లారావు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డెస్క్

వెంకటగిరి: పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు తదితర మౌలిక వసతులతోపాటు ప్రభుత్వ పథకాలు, మున్సిపాలిటీకి సంబంధించి పలు విభాగాల సమస్యలపై పనిదినాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకూ డయల్ యువర్‌కు సంబంధించి 08625- 295015 నంబర్‌కు తెలియజేయవచ్చన్నారు. ఉదయం 10 గంటల పైనా అన్ని పనిదినాల్లో ప్రత్యేక డెస్క్ ద్వారా అర్జీలు స్వీకరిస్తామన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : MADANAPALLE

O.S.No: 975 /2021

Plaintiff : P Ramanjaneyulu
Vs
Defendant: Bollinuru Ravi

To
Defendant: Bollinuru Ravi S/o B.Venkaiah, aged about 50 years, Driver, Staff No.515875, APSRTC, Sullurupeta Depot, residing at D.No.19-2-195, Kamati Street, Kotamitta, Nellore Rural, Nellore District. ✆8978971363, 7382886631.

NOTICE

Please take notice that the above O.S.No: 975/2021 is stands posted to 15-02-2023 for your appearance at 10.30 A.M.before the above said court and you are hereby called upon to appear either in person or through your counsel on that day failing which the matter will be decided exparte.
(By order of the Court)

N. REDDI NAGULU, B.Com., B.L.,
G. KRISHNA MURTHY, B.A., B.L.,
Advocates, Madanapalle-517325

వేలము నోటీసు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు
వారి ఉత్తర్వుల మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, పొదలకూరు పట్టణము నందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పొదలకూరు బ్రాంచి నందు ఈ క్రింద తెలుపబడిన బకాయిదారుడు తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకొని ఇంత వరకు పూర్తిగా చెల్లించనందున వారిపై బ్యాంక్ వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తులను సేల్ ఆఫీసర్, డిఆర్(ఓ)యస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీన బహిరంగముగా ఆయా ప్రదేశములలో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులను బ్రాంచి మేనేజర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పొదలకూరు బ్రాంచి పొదలకూరు వారి నుండి గాని లేక సేల్ ఆఫీసర్ డిఆర్(ఓ)యస్‌డి వారి కార్యాలయము జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ - గాంధీబొమ్మ వద్ద ట్రంక్ రోడ్డు నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు బకాయిదారుని పేరు చిరునామా	అప్పు పిటీషన్ నెంబర్	రావలసిన బాకీ మొత్తం	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: సర్వే నెం.	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: విస్తీర్ణము ఎకరాలలో	వేలము వేయబడు తేది మరియు సమయం	వేలము వేయబడు స్థలం
1	శ్రీ సంకల ప్రసాద్ S/o. లేట్ రమణయ్య తిరుమలపాడు గ్రామం, కలువాయి మండలం, SPSR నెల్లూరు జిల్లా.	111/20-21	4,46,159 + వడ్డీ + ఇతర ఖర్చులు	228.2 A 226-4	2.71 1.46 4.17	తేది 13-2 -2023 ఉదయం గం॥ 11-00లకు	గ్రామ సచివాలయం కేసమనేనిపల్లి గ్రామం, కలువాయి మం॥, SPSR నెల్లూరు జిల్లా

సం/- యస్. వెంకటకృష్ణయ్య అసిస్టెంట్ మేనేజర్ / సేల్ ఆఫీసర్ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు

यूनियन बैंक Union Bank of India | Andhra | Corporation

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సూళ్ళూరుపేట బ్రాంచి-2
పి.ఎస్.ఆర్. వీధి, వై.ఎమ్.ఆర్.సి. ప్రక్కన, సూళ్ళూరుపేట, తిరుపతి-524121. ఫోన్: 08626-242944 ఈ-మెయిల్: ubin0810720@unionbankofindia.bank

ఇ.-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ వద్ద తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూళ్ళూరుపేట బ్రాంచి-2 (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారులనుండి భౌతికంగా స్వాధీనం తీసుకోబడినవి. వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో వెబ్‌సైట్ www.mstcecommerce.com ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూళ్ళూరుపేట బ్రాంచి-2 కి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.23.02.2023 న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ ఎసిఆర్ కన్‌స్ట్రక్షన్స్, సూళ్ళూరు వీధి, సూళ్ళూరుపేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524121.
ఋణగ్రహీత / తనఖాదారు : 2) శ్రీమతి వేనాటి శ్రీ గౌరి, భర్త : పరంధామరెడ్డి, వేణుగుంట గ్రామం, అక్కంపేట (పోస్టు), తడ (మం.), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
ఋణగ్రహీతలు : 3) శ్రీ లింగారెడ్డి కృష్ణారెడ్డి, తండ్రి : ఎల్.నారాయణ రెడ్డి, [illegible]
ఋణగ్రహీత / తనఖాదారు : 4) శ్రీమతి వి.సుబ్బరామమ్మ, భర్త : సుబ్రమణ్యం రెడ్డి, [illegible], శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
హామీదారులు : 1) శ్రీ వి.శంకర రెడ్డి, తండ్రి : వి.నారాయణ రెడ్డి, డి.నెం.20-2-[illegible], తిరుపతి, చిత్తూరు జిల్లా.
2) శ్రీ యస్.శ్రీరాములు, తండ్రి : వెంకటప్ప, డి.నెం.8/183, గాంధీనగర్, ధర్మవరం టౌన్, అనంతపురం జిల్లా.
3) శ్రీ ఎమ్.రమణారెడ్డి, తండ్రి : [illegible], అనంతపురం జిల్లా.
హామీదారు / తనఖాదారు : శ్రీ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, తండ్రి : (లేటు) పరంధామరెడ్డి, వేణుగుంట గ్రామం, అక్కంపేట (పోస్టు), తడ (మం.), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
(లేటు) వేనాటి పరంధామ రెడ్డి (ఋణగ్రహీత / తనఖాదారు) వారి చట్టపరమైన వారసులు :

[illegible]

క్ర.నెం.	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం ఎకరా	విస్తీర్ణం ఎకరా	స్వభావం
1	40/8	0-20	0-20	మాగాణి
2	138/2	2-30	2-30	మాగాణి
3	192/11	0-14	0-14	మాగాణి
4	195/2	0-17	0-17	మాగాణి
5	197/1	0-21	0-21	మాగాణి
6	197/3	0-29	0-29	మాగాణి
7	197/5	0-44	0-44	మాగాణి
8	203/12	0-14	0-14	మాగాణి
9	203/11	0-18	0-18	మాగాణి
		మొత్తం విస్తీర్ణం ఎకరాలు	= 4-07 సెంట్లు	

హద్దులు : తూర్పు : వ్యవసాయ భూములు, దక్షిణం : వ్యవసాయ భూములు, పడమర : వ్యవసాయ భూములు, ఉత్తరం : వ్యవసాయ భూములు. (మొత్తము భూమి నందు కేవలము నందు 60% భూమి మాత్రమే ఆస్తి విలువగా లెక్కించబడినది.)

రిజర్వు ధర : రూ.2,63,00,000/- (అక్షరాలా రెండు కోట్ల అరవై మూడు లక్షల రూపాయలు) ధరావత్తు : రూ.26,30,000/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం 8 : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, నెల్లూరు బిట్-II, హరనాథపురం, సర్వే నెం.1221 & 1222, శ్రీ కృష్ణ అవెన్యూ, 2వ లేన్, [illegible] డోర్ నెం.16/111/1133, హరనాథపురం, రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.బి4 (డ్యూప్లెక్స్) [illegible] 2250 చ.అ.లు విస్తీర్ణం ఆస్తి వేనాటి పరంధామరెడ్డి గారి పేరున కలదు.
దీనికి హద్దులు : తూర్పు : [illegible] గారి స్థలము, దక్షిణం : యస్.శ్రీనివాసులు రెడ్డి & ఇతరుల భూమి, పడమర : 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : 30 అడుగుల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.40,00,000/- (అక్షరాలా నలభై లక్షల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.4,00,000/- (అక్షరాలా నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)

వేలమునకు సంబంధించిన మరిన్ని వివరముల కొరకు sarfaesi@unionbankofindia.com లేదా చీఫ్ మేనేజర్ & బ్రాంచ్ హెడ్, శ్రీ ఎస్ వి అనంతకుమార్, సూళ్ళూరుపేట బ్రాంచ్-2, సంప్రదించవలసిన నెం.9703546615, 08623-242944, ఇ-మెయిల్ : bin0810720@unionbankofindia.bank

వేలం తేది మరియు సమయం: 23-02-2023, ఉ॥ 11.00 గ॥ల నుండి మ॥1.00 వరకు
ధరావత్తు సమర్పించుటకు చివరి తేది: 22.02.2023 న సా.5.00 గం.ల లోపుగా

1. సమాచార సంబంధిత సందేహముల కొరకు ఇ-మెయిల్ : ibaplop@mstcecommerce.com చేయండి.
2. ధరావత్తు చెల్లింపు / వాపసు సందేహముల కొరకు ఇ-మెయిల్ : ibapifin@mstcecommerce.com చేయండి.
3. సమాచారం మరియు లాగిన్ అగుటకు మరియు బిడ్డింగ్ నిబంధనలు కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp సందర్శించి "ఇయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ అండ్ రిజిస్ట్రేషన్" ను క్లిక్ చేయండి.
4. ఉద్దేశించిన బిడ్డర్లు "అమ్మకం ప్రకటన కాపీలు ఇ-వేలం నియమ నిబంధనలు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు సహాయకారి పత్రములు, e-Bkray - IBAPI వారి పోర్టల్ నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసికొనవచ్చును (https://www.ibapi.in)
5. మీ మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి మా ఇ-వేలం పోర్టల్ www.mstcecommerce.com నందు నమోదు చేసుకొనవలెను.
6. సంబంధిత కెవైసి (KYC) పత్రములు అప్‌లోడ్ చేయండి.
7. వేలాను పొందండి మరియు బిడ్డరు యొక్క గ్లోబల్ ఇఎమ్‌డి వాలెట్‌కు ధరావత్తు మొత్తము బదిలీ చేయండి.
8. బిడ్‌లు వేలం తేది మరియు సమయం నందు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించవలెను.
9. ఒకవేళ విజేత అయిన బిడ్డరు మిగులు బిడ్ మొత్తము నియమ నిబంధనల ప్రకారం చెల్లించవలెను.
10. ఒక వేళ మీ బిడ్ అంగీకారము పొంద లేక పోయిన ఎడల MSTC యొక్క వెబ్‌సైట్ నందు మీ వాపసు అభ్యర్థన చేయండి మరియు MSTC ద్వారా మీకు నేరుగా వాపసు చేయబడును.
11. ఇ-వేలం పూర్తి నియమములు మరియు అమ్మకం నిబంధనలకు మీ బిడ్స్ సమర్పించుటకు ముందుగా మరియు ఇ-వేలం అమ్మకం విధానములో పాల్గొనుటకు బిడ్డర్లు మా వెబ్‌సైట్ https://www.ibapi.inand www.unionbankofindia.co.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వబడినది.
12. ఉద్దేశించిన బిడ్డరు వారి కోరిన ఎడల అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతులు పొంది ఇ-వేలం తేది ముందుగా అమ్మకం జరుపబడు స్థిర ఆస్తులను తనిఖీ చేసికొనవచ్చును. [illegible]

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : సూళ్ళూరుపేట, తేది : 27.01.2023 సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూళ్ళూరుపేట బ్రాంచి-2